క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని 39వ వార్డుకు చెందిన మందపాటి విజయ శ్రీనివాస్‌కు సీఎం సహాయనిధి నుంచి వచ్చిన ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి శనివారం పంపిణీ అందజేశారు. అనంతరం విజయశ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి, 39వ వార్డు నాయకులు మాలి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు

సోమశిల: అనంతసాగరం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలో సోమవారం నుంచి ఒంటిపూట బడులు జరుగుతాయని ఎంఈఓ-1 బాలకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగుతాయని తెలిపారు. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

వరికుంటపాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు సోమవారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఎంఈఓ షౌఉద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాతనే ఇళ్లకు వెళ్లాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామిశెట్టి



సుధీర్‌నాయుడు

కావలి: వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన దామిశెట్టి సుధీర్‌నాయుడిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు దామిశెట్టి సుధీర్‌నాయుడిని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు పేర్కొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమర



అమర విజయలక్ష్మి, ఆమె భర్తను సత్కరిస్తున్న కార్పొరేషన్ చైర్మన్, తదితరులు

కావలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా కావలి పట్టణానికి చెందిన అమర విజయలక్ష్మి నియమితులయ్యారు. కార్పొరేషన్ కార్యాలయంలో అమర విజయలక్ష్మి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ తనను కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, దేవదాయశాఖ మాజీ మంత్రి వేంపల్లె శ్రీనివాసులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ సంబరాలు



బస్టాండ్ సెంటర్ సంబరాలు జరుపుకుంటున్న నేతలు

ఉదయగిరి: ఉదయగిరి అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేరును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రకటించిన తర్వాత స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శనివారం రాత్రి వైఎస్సార్‌సీపీ నేతలు, పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మేకపాటి విజయం తథ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెద మాస్తానిబీ ఎస్తానీ, ఉప సర్పంచ్ మర్జుజా, పార్టీ మండల అధ్యక్షుడు జి.ఓబులరెడ్డి నేతలు సలీం, గడియాల్చి ఎస్తానీ, ఉప్పటూరు శ్రీను, ఎస్తానీ, సిరాజ్, సుభానీ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అల్లూరు: స్థానిక పాత బస్టాండ్ సెంటర్ ఆవరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవీ క్లబ్, వాసవీ వనిత అల్లూరు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు సిద్ధా ప్రసాద్, దమ్మాల బ్రహ్మానందం, మొగల్లపల్లి సురేష్, సురేంద్ర, సుబ్బారావు, పద్మావతి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్ కోసమే నా పోరాటం



ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ కండువా వేసి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న సుకుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి
- పోలేరమ్మకు పూజలు, ఎన్నికల ప్రచారం ప్రారంభం

కావలి: సుదీర్ఘ కాలం తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కావలికి అన్ని రకాలుగా మహర్దశ వచ్చిందని, కావలికి బంగారు భవిష్యత్ సమకూర్చాలనే పట్టుదలతో అనునిత్యం పోరాటం చేస్తున్నానని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. కావలి అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించడంతో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డితో కలిసి అల్లూరులోని ప్రసిద్ధ గ్రామదేవత పోలేరమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అల్లూరు నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలోనే కావలి నియోజకవర్గం అభివృద్ధికి దోహదపడే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు సిద్ధం అయ్యాయన్నారు. రాబోయే ఏడాదిలో పోర్టుకు అనుబంధంగా 2 వేల ఎకరాల్లో పరిశ్రమలు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దామవరంలో విమానాశ్రయం, పట్టణానికి అవుటర్ రింగ్ రోడ్డు, ట్రంక్‌రోడ్డు విస్తరణ, కావలి పెద్ద చెరువు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం, డీఎం చానల్ పూర్తిస్థాయిలో పునరుద్ధరణ, సోమశిల జలాలు బైపాస్ కెనాల్ ద్వారా నేరుగా కావలి కాలువకు ప్రవహించే ఏర్పాట్లు పూర్తవుతాయని వివరించారు.

టీడీపీ చేసిన అభివృద్ధి శూన్యం

టీడీపీ 14 ఏళ్లు పరిపాలన చేసినప్పటికీ కావలి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి మార్కు ఒక్కటీ లేదని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం ఐదేళ్లలో పూర్తి చేసిన, పనుల దశలో ఉన్న ఇవన్నీ కూడా ఏళ్ల తరబడి ప్రతిపాదనలోనే ఉన్నాయన్నారు. తాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో కావలికి ప్రధానమైన పనులన్నీ కూడా ప్రభుత్వ స్థాయిలో కదలిక వచ్చిందని, ఇప్పుడు అవి పూర్తి కావడానికి వేగం పుంజుకున్నాయని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో కావలిపై ప్రత్యేక శ్రద్ధతో సహకరించడం వల్లనే సాధ్యమయ్యాయన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలనే దుర్బుద్ధితో తనపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు.

ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలి

కావలి చరిత్రలో చిర స్థాయి ఉండిపోయేలా సరికొత్త అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కావలిలో తనను ఎమ్మెల్యేగా, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కానుకగా ఇవ్వాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో జరిగిన అభివృద్ధి, ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాలు, కార్యకర్తల త్యాగాలు నన్ను మళ్లీ గెలిపిస్తాయని, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తానని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దుష్టశక్తుల గారడీ మాటలకు మోసపోవద్దని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో జనరంజక పాలన



ఎరుకలరెడ్డిపాళెంలో మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసి జనరంజక పాలన కొనసాగించారని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మండలంలోని ఎరుకలరెడ్డిపాళెం, పడమర గుడ్లదొన, తూర్పుగుడ్లదొన గ్రామాల్లో విజయ సంకల్ప యాత్ర చేపట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న మహిళ అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారన్నారు. నాడు-నేడు కార్యక్రమాల ద్వారా విద్య, వైద్య రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రతి పేద వాడికి కూడా కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలందిస్తున్నారన్నారు. పేద పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం విద్యా రంగంలో సమూల మార్పులు చేపట్టారన్నారు. ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి ఉత్తర కాలువ జలాలను చెరువులకు అందేలా కృషి చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్ష నాయకులను నమ్మవద్దన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తోడ్పాటు అందించింది మేకపాటి కుటుంబమేనన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలూరి మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దగ్గుమాటి ఆదిశేషారెడ్డి, ములకా శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ త్రోవగుంట రాఘవయ్య, ఎంపీటీసీ సభ్యులు పందల శ్రీనివాసులు, నాయకులు కోట కిషోర్‌రెడ్డి, హజరత్ రెడ్డి, రామాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా ఎన్నికల నియమావళి

- పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు
- నిఘా కోసం ఐదు ప్రత్యేక బృందాలు
- కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్



మాట్లాడుతున్న కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్

కావలి: నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా, ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలయ్యేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ప్రకటన మేరకు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేసేందుకు, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలను, కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలతో పాటు సెక్టార్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంట్ టీం, వీడియో సర్వలైన్స్ బృందాలతో నిరంతర నిఘా ఉంచనున్నట్లు వివరించారు. చెక్ పోస్టుల వద్ద కూడా తనిఖీలు పటిష్టంగా అమలు చేయనున్నామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,36,060 మంది ఓటర్లు ఉండగా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా 185 ప్రాంతాల్లో 314 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల నియమావళి సక్రమంగా అమలయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విజయసాయిరెడ్డి పర్యటన వాయిదా

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులో ఆదివారం సాయంత్రం 3 గంటలకు జరగాల్సిన నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పర్యటన ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వాయిదా పడినట్లు ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ జరగాల్సిన కార్యక్రమం వాయిదా వేశారు. తదుపరి పర్యటన తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.


రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగు



నెల్లూరుపాలెం వద్ద గౌతమ్‌రెడ్డి విగ్రహానికి ముసుగేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమల్లోకి రావడంతో పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలను ముసుగులు వేస్తున్న ఆత్మకూరు ఆర్డీఓ కె.మధులత తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ పాటించాల్సి ఉందని, ఎలాంటి పత్రాలు లేకుండా నగలు, నగదు రవాణా చేస్తున్నా, విజిలెన్స్ సిబ్బంది వాటిని సీజ్ చేస్తారని తెలిపారు. అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఎన్నికల నిబంధనలను కోడ్‌ను దృష్టిలో ఉంచుకుని పాటించాల్సి ఉందన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



సోమశిల: అనంతసాగరం మండలం బొమ్మవరంలో రూ.2.60 కోట్లతో ప్రాథమిక వైద్యశాల నిర్మాణ పనులను శనివారం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి దాదాపు 20 కి.మీ. దూరంలో ఉన్న మారుమూల గ్రామాలకు ప్రజలు ప్రభుత్వ వైద్యసేవల కోసం అంతదూరం వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి దృష్టికి తీసుకోవడంతో మంజూరు చేయించారని తెలిపారు. శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంఎల్‌ఓ మధు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోండి

ఆత్మకూరు: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెంచాలని, అందులోనూ ముఖ్యంగా రోగాలు దరిచేరకుండా ఉండేందుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకుని సాగు చేయాలని వైఎస్సార్ ఐకేపీ ఏరియా కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం వెంకమ్మ, సిబ్బందితో మండల వ్యవసాయ, ఉత్పత్తిదారుల సంఘం సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం సైతం ప్రోత్సహిస్తుందని, ప్రత్యేక శిక్షణ ఇస్తుందన్నారు. సన్న, చిన్నకారు రైతులు పాత పద్ధతులు వదలి, ప్రకృతి వ్యవసాయం ఆధారంగా కూరగాయలు, పండ్లు, ఉత్పత్తులు చేయాలన్నారు. ఈ వ్యవసాయంపై కలిగే లాభాలు గురించి, పర్యావరణ పరిరక్షణ గురించి, యూనిట్ ఇన్‌చార్జి పి.సుబ్బరాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎంఎఫ్ ఎంటి ఏవీ లక్ష్మీ, సీసీలు, వీఓఏలు, ప్రకృతి వ్యవసాయ కమిటీల సభ్యులు, పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 55 కేసుల పరిష్కారం



ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శోభ

- రూ.16,46,750 చెల్లింపు

ఆత్మకూరు: పట్టణంలోని కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. 3 సివిల్, 38 క్రిమినల్ కేసులు, బ్యాంక్ సంబంధించిన కేసులు 13 మొత్తం 55 కేసులు రాజీ మార్గంలో పరిష్కరించినట్లు జడ్జి రాజేష్ తెలిపారు. ఈ కేసులకు సంబంధించి రూ.16,46,750 నగదు చెల్లింపులతో వ్యాజ్యాలు పరిష్కరించినట్లు న్యాయమూర్తి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లోక్‌అదాలత్ మెంబర్, న్యాయవాది ఎ.తిరుపతమ్మ, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎస్‌కే సిరాజుద్దీన్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల 106 పరిష్కారం

కావలి: కావలి సబ్ కోర్టు ఆవరణలో శనివారం సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి రూ.63 లక్షలు చెల్లింపులతో 106 పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేకుండా అంతిమ తీర్పుతో పాటు ఇరు పార్టీలు సమన్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది, వివిధ బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్, కక్షిదారులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి అంజయ్య

లోక్ అదాలత్‌లో 85 కేసుల పరిష్కారం

ఉదయగిరి: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి అంజయ్య అధ్వర్యంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 85 కేసుల పరిష్కారమయ్యాయి. వీటిలో 78 క్రిమినల్ కేసులు, 2 సివిల్, 5 బ్యాంక్‌కు సంబంధించిన కేసులు ఉన్నాయి. ఆయా కేసుల్లో జరిమానాగా రూ.94,100, ఒప్పంద కేసులకు రూ.27 లక్షలు, బ్యాంకులకు సంబంధించి కింద రూ.2.62 లక్షలతో పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళీ, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



కావలి: పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆత్మకూరు: పొట్టి శ్రీరాములు జయంతి



ఉదయగిరి: పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి

కావలి: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సూచనలు మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు అమరజీవి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి చేసిన త్యాగం చిరస్మరణీయమన్నారు. సామాజిక దురాగతాలను రూపుమాపడంలోనూ ఆయన చూపిన చొరవ భావితరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన ఉద్యమాలకు వేదికగా నిలిచిన జువ్వలదిన్నెలో రాష్ట్ర ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ నిర్మించడంతో పాటు పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు: భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ఉద్యమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలు త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సత్రం సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిన అమరజీవి సేవలను, ప్రాణత్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్ని సుధీర్, దోర్నాదుల సురేష్ బాబు, డి లక్ష్మణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉదయగిరి: స్థానిక మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కాలేజీలో శనివారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాలేజీ డీన్ గోపీకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపక బృందం కిషన్ తేజ, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



అన్నగారిపాళెంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్నగారిపాళెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాలనలో పారదర్శకు శ్రీకారం చుట్టేలా, గ్రామ స్థాయిలోనే లబ్ధిదారులకు పథకాలు అందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా పేదలకు అవసరమైన అన్నీ పత్రాలు, పథకాలు ఎటువంటి జాప్యం, శ్రమ లేకుండానే ఇంటి వద్దనే అందుకునే వెసులుబాటు కలిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పంటల సాగులో అండగా నిలవడంతో పాటు రైతులు పండించిన పంటలను కూడా కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, కల్వర్టులు ప్రారంభం



బుడమగుంటలో పేదలకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి: పట్టణంలోని బుడమగుంటలో సుమారు రూ.4.58 కోట్లతో నిర్మించిన మూడు సీసీ రోడ్లు, కల్వర్టులను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. స్థానిక బుడమగుంటలో సీసీ రోడ్లు, కల్వర్టులు లేక స్థానికులు దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను ఇటీవల గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించడంతో సీసీ రోడ్లు, కల్వర్టులు త్వరితగతిన నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదల సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పేదలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తున్నట్లు వివరించారు. అనంతరం స్థానికంగా అర్హులైన నిరుపేదలకు నివేశన స్థలాలకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర కాలువ నీళ్లు.. సంతోషంగా ఊళ్లు

- మేకపాటి విక్రమ్‌రెడ్డి



బోయలచిరువెళ్లలో విజయీభవ యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భూములకు సోమశిల ఉత్తర కాలువ నీళ్లు అందించడం ద్వారా రైతు కుటుంబాల సంక్షేమానికి కృషి చేశామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. విజయీభవ యాత్రలో భాగంగా మండలంలోని బోయిలచిరువెళ్ల, గొల్లపల్లి, ఆరవేడు జంగాలపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో శనివారం ఎమ్మెల్యే మాట్లాడారు. ఇరవై ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన అనుమతులను ఆరు నెలల్లోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన సమస్యలను నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పి.ప్రసన్నలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దొరస్వామినాయుడు, గాలిబోయిన రామ్మోహన్‌యాదవ్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారామిలటరీ బలగాల కవాతు



కవాతులో పాల్గొన్న సీఐ, ఎస్సైలు

సంగం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంగంలో శనివారం సీఐ రవినాయక్, ఎస్సై నాగార్జునరెడ్డి పారామిలటరీ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. గ్రామంలో వీధి వీధిన బలగాలతో తిరిగి ప్రజలకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని కోరారు.

సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులు

చేజర్ల: చేజర్లలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయానికి కేటాయించిన నిధులతో సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులు చేట్టారు. చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఈ పనులు ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ నిధులతో గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వీరాస్వామి పాల్గొన్నారు.